క్లుప్తంగా

నేడు 'డయల్ యువర్ డీఎం'

తాండూరు టౌన్: ప్రయాణికులు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తాండూరు డిపో మేనేజర్ సమంత అన్నారు. ఆర్టీసీ సమస్యలు, సందేహాలు, సలహాలు, సూచనలు తెలుసుకునేందుకు శనివారం సాయంత్రం 4గంటల నుంచి 5గంటల వరకు డయల్ యువర్ డీఎం ఫోన్ ఇన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని శుక్రవారం ఆమె ఓ ప్రకటనలో తెలిపారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న వైద్య సిబ్బంది

దౌల్తాబాద్: క్షయ వ్యాధిపై స్థానిక పీహెచ్‌సీ ఆవరణలో వైద్యాధికారి రతన్‌లాల్ శుక్రవారం వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దగ్గును నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. చిన్నారులకు బీసీజీ టీకా వేయాలని దీంతో క్షయ వ్యాధి నిర్మూలించవచ్చునన్నారు. వ్యాధిగ్రస్తులు మందులు వాడాలని సూచించారు. రెండు వారాలకంటే ఎక్కువ దగ్గు, సాయంత్రం జ్వరం వచ్చే వారు. ఈ వ్యాధి నిర్ధారణ పరీక్షలు తప్పక చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు తదితరులున్నారు.

వీఆర్‌పీఎస్ మండల ఇన్‌చార్జిగా పరుశురాం



నియామకపత్రం అందజేస్తున్న సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సంతోశ్

తాండూరు టౌన్: వడ్డెర రిజర్వేషన్ పోరాట సమితి (వీఆర్‌పీఎస్) తాండూరు మండల ఇన్‌చార్జిగా కోటబాసుపల్లి గ్రామానికి చెందిన మంజిలి పరుశురాం నియామకమయ్యారు. ఈ మేరకు వీఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సంతోశ్ కుమార్ శుక్రవారం ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వడ్డెర కులస్తులంతా సంఘటితమై విద్య, ఉద్యోగం, ఉపాధిలో సరైన రిజర్వేషన్ అందేలా పోరాటం చేయాలన్నారు. తనపై నమ్మకంతో మండల ఇన్‌చార్జిగా బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు శ్రీను, శాంతకుమార్ తదితరులు ఉన్నారు.

గ్రామాభివృద్ధికి కృషి

నవాబుపేట: గ్రామాభివృద్ధికి శక్తి వంచన లేకుండా పని చేస్తున్నానని తిమ్మారెడ్డిపల్లి సర్పంచ్ సామ పద్మవెంకట్‌రెడ్డి అన్నారు. తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో ఉపాధిహామీ కింద మంజూరైన రూ.15లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వాసుదేవాచారి, వార్డు సభ్యులు, మహేందర్, వెంకటేశం, మాధవి, సీహెచ్.మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనుల ప్రారంభం

పూడూరు: గ్రామాభివృద్ధిలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని సర్పంచ్ కమ్లీబాయి పెంటయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రాకంచర్ల, తిర్మలాపూర్ పంచాయతీ పరిధిలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామంలో అవసరం ఉన్నచోట్ల సీసీ రోడ్లు, సైడ్‌డ్రైన్‌లతో పాటు మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గోవింద్, నాయకులు రాములు, పరుషరాం, రఫీ, గోపాల్, మహేందర్, రహీం, హరిలాల్, రుక్యా, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

తపస్ మండల కమిటీ ఎన్నిక

బొంరాస్‌పేట: టీపీయూఎస్ (తపస్) దుద్యాల మండల నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. మండల కమిటీ గౌరవ అధ్యక్షుడిగా దుద్యాల జెడ్పీహెచ్‌ఎస్ వెంకటయ్య, అధ్యక్షుడిగా ఆలీడ్ పాఠశాల సిద్దుమల్లేశ్, ఉపాధ్యక్షులుగా కుదురుమళ్ల శ్రీనివాస్, లగచర్ల తేజస్విని, ప్రధాన కార్యదర్శిగా ఈర్లపల్లి శంకరప్ప, సహాయ కార్యదర్శులుగా దిలీప్, సక్కుబాయి, ప్రచారకార్యదర్శిగా వెంకటేశ్, కోశాధికారిగా శ్రీకాంత్, సాంస్కృతిక కార్యదర్శిగా రమా, డివిజన్ ఇన్‌చార్జిగా శంకరప్ప ఎన్నికయ్యారు. ఎన్నికలో ముఖ్యఅతిథిగా వెంకటయ్య, ఎన్నికల అధికారిగా మల్లికార్జున్, జిల్లా నాయకులు బాకారం చంద్రశేఖర్, బాకారం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరులో కమ్యూనిటీ పోలీసింగ్

బొంరాస్‌పేట: మండల పరిధిలోని కొత్తూరులో శుక్రవారం కమ్యూనిటీ పోలీసింగ్ ఏర్పాటు చేశారు. ఎస్సై శంకర్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి ప్రజలకు పోలీసు చట్టాలు, భద్రత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామంలో సీసీ కెమెరాలు చేసుకోవాలని ఎస్ఐ తెలిపారు. అనుమానిత వ్యక్తులపై పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పోలీసుల అత్యవసర సేవలకు 100కు ఫోన్‌చేయాలన్నారు. సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. వాహనదారులు అందరు సరైన పత్రాలను కలిగి ఉండాలన్నారు. ద్విచక్రవాహనదారులు తప్పక హెల్మెట్ ధరించాలన్నారు.

పథకాలతో పేదలకు ప్రయోజనం

- ఎమ్మెల్యే మహేశ్ రెడ్డి
- లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ
- సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు పురస్కారాల అందజేత



కుల్కచర్ల: సన్మాన గ్రహీతలతో ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

దోమ: సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో పేదలకు ప్రయోజనం చేకూరుతోందని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలోని రైతు వేదికలో లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ ఎంపీపీ అనసూయ, జెడ్పీటీసీ నాగిరెడ్డితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర పథకాలకు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారన్నారు.

ఉత్తమ సేవలకు జాతీయ పురస్కారాలు

గ్రామ పంచాయతీల్లో చేపడుతున్న పనులు, సేవలకుగాను కేంద్ర ప్రభుత్వం ఉత్తమ పురస్కారాలు అందజేసింది. ఆయా గ్రామాల్లో చేపట్టిన వివిధ పనులు, సేవలపై ఆన్‌లైన్ ద్వారా వివరాలు పంపించగా.. పోస్టల్ ద్వారా పండిత్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ సతత్ వికాస్ పేరిట పురస్కారాలు, ప్రశంసాపత్రాలను పంపించింది. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు ఈ పురస్కారాలను అందుకున్నారు. వీరిని ఎమ్మెల్యే మహేశ్ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు నాగిరెడ్డి, ఎంపీపీ అనసూయ ఘనంగా సన్మానించి ప్రశంసాపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మల్లేశం, కో ఆప్షన్ సభ్యుడు ఖాజాపాష, తహసీల్దార్ షాహెదబేగం, ఆర్ఐలు లింగం, శివప్రసాద్, టైపిస్ట్ దివ్య, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు లక్ష్మయ్య ముదిరాజ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోపాల్ గౌడ్, ప్రధానకార్యదర్శి కృష్ణారెడ్డి, ప్రచారకార్యదర్శి రాఘవేందర్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు మశ్చేందర్ రెడ్డి, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు రాజిరెడ్డి, ఆయా గ్రామాల ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, బీఆర్ఎస్ నేతలు, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీల అభివృద్ధికి కృషి

కుల్కచర్ల: గ్రామ పంచాయతీల అభ్యున్నతికి తెలంగాణ ప్రభుత్వం కృషిచేస్తోందని ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఉత్తమ పంచాయతీ అవార్డులు సాధించిన గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల అభ్యున్నతికి సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శుల కృషి ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సత్యహరిశ్చంద్ర, జెడ్పీటీసీ సభ్యుడు రాందాస్‌నాయక్, ఎంపీడీఓ నాగవేణి, ఎంపీఓ కరీం, రైతుబంధు మండల అధ్యక్షుడు రాజు, మండల కోఆప్షన్ సభ్యులు జుబేర్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో గ్రామాలు

ఎమ్మెల్యే కాలె యాదయ్య



అవార్డులు అందజేస్తున్న ఎమ్మెల్యే యాదయ్య

నవాబుపేట: బీఆర్ఎస్ పాలనలో గ్రామాలన్నీ అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం జాతీయ పంచాయత్ అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వివిధ రంగాల్లో సత్తాచాటిన గ్రామాలకు ఈ అవార్డులు వచ్చాయన్నారు. మొత్తం 27 పంచాయతీలు పలు విభాగాల్లో అవార్డులు అందుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. మౌలిక సదుపాయాలు, తాగునీరు, పారిశుద్ధ్యం, క్లీన్ అండ్ గ్రీన్, చైల్డ్ ఫ్రెండ్లీ పంచాయతీ, సెల్ఫ్ సఫీషియెంట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, హెల్దీ పంచాయతీ తదితర విభాగాల్లో ఈ అవార్డులు వచ్చాయన్నారు. మాదిరెడ్డిపల్లి గ్రామానికి ఐదు అవార్డులు రావడంపై హర్షం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భవాని, జెడ్పీటీసీ సభ్యురాలు జయమ్మ, ఎంపీడీఓ సుమిత్రమ్మ, సూపరింటెండెంట్ అజయ్‌కుమార్ ఎంపీఓ విజయ్‌కుమార్, ఏఎంసీ చైర్మన్ ప్రశాంత్‌గౌడ్, ఎంపీటీసీలు విజయ్ కుమార్, పద్మనాగిరెడ్డి, సర్పంచులు సంఘం మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, సర్పంచులు, ఎండీ రఫీ, బల్వంత్‌రెడ్డి, అజయ్‌కుమార్, బాలమణి, యశోద, పర్మయ్య, పంచాయతీ కార్యదర్శులు, నాయకులు నాగిరెడ్డి, రంగారెడ్డి, ప్రభాకర్, ఆనంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటి వద్దకు సీతారాముల కల్యాణ తలంబ్రాలు

కొడంగల్ రూరల్: శ్రీరామనవమి వేడుకల సందర్భంగా భద్రాచలంలోని నిర్వహించే కల్యాణ మహోత్సవంలో ఉపయోగించే తలంబ్రాలను పొందేందుకు కార్గో సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో కార్గో సిబ్బంది తలంబ్రాల వివరాలను వివరించగా ఎంపీపీ బుక్ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్గో నిర్వాహకులు బొంకూరు నరేశ్‌కుమార్, చింటూ, ఆర్టీసీ సిబ్బంది పీఎస్.రెడ్డి, సర్పంచ్‌లు గోవిందు, సయ్యద్ అంజద్, నాయకులు జయతీర్థాచారీ, శివకుమార్ పాల్గొన్నారు.

ప్రతీ గుంటకు పరిహారం



మాట్లాడుతున్న ఎంపీపీ వసంత

ఎంపీపీ వసంత

మోమిన్‌పేట: అకాల వర్షాలు, వడగళ్లతో పంట నష్టపోయిన రైతుల ప్రతీ గుంటకు పరిహారం అందేలా వ్యవసాయాధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ డి.వసంత వెంకట్ సూచించారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. మొక్కజొన్న, జొన్న, ఉల్లి తదితర పంటలతో పాటుగా కూరగాయలు, పండ్లతోటల రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే వ్యవసాయాధికారులు రైతుల పంటసాగు, నష్టపోయిన వివరాలు సేకరిస్తునర్నారని తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన మాదిరిగా ఎకరాకు రూ.10వేల చొప్పున పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. మోమిన్‌పేటలో మిషన్ భగీరథ నీరు సక్రమంగా సరఫరా అవ్వడం లేదని సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి సభ దృష్టికి తీసుకువచ్చాడు. ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద చేపట్టిన క్రీడా ప్రాంగణం పనుల్లో చేసిన పనులకు బిల్లులు తక్కువగా అందజేస్తున్నారని సర్పంచ్‌లు ఎంపీపీకి వివరించారు. ఎన్కేపల్లి, లచ్యానాయక్ తండాలకు గతంలో మంజూరైన బీటీ రోడ్డు పనులకు వేసిన టెండర్లు రద్దయ్యాయని ఏఈఈ ప్రణీత్‌కుమార్ తెలిపారు. మళ్లీ టెండర్లు పిలిచి పనులు చేపడతామని వివరించారు. సమావేశాలకు తరచూ గైర్హజరు గైర్హాజరవుతున్న విద్యుత్, సాగు నీరు, ఆర్అండ్‌బీ, ఎక్సైజ్, మత్స్య, ఏఎస్‌డబ్ల్యూఓ తదితర శాఖాధికారుల పై చర్యలు తీసుకుంటామని ఎంపీపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మానస, కోఆప్షన్ సభ్యుడు బాగ్దాద్, ఎంపీడీఓ శైలజారెడ్డి, ఎంపీఓ యాదగిరి, సీడీపీఓ కృష్ణవేణి, ఎంఈఓ గోపాల్, ఏపీఓ శంకర్, ఏపీఎం రాజు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనలో గ్రామాల అభివృద్ధి

ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

బొంరాస్‌పేట: బీఆర్ఎస్ పాలనలో పల్లెలన్నీ అభివృద్ధి బాటపడుతున్నాయని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బురాన్‌పూర్‌లో రూ.17లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణం పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులు, చేపట్టాల్సిన పనులను ఆరా తీశారు. సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు మహేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ శేరి నారాయణరెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తోలు వెంకటయ్య తదితరులున్నారు.

పోట్లి మహరాజ్ ఆలయ కమిటీ చైర్మన్‌గా భానుకుమార్



భానుకుమార్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

తాండూరు: పోట్లి మహరాజ్ ఆలయ కమిటీ చైర్మన్‌గా భానుకుమార్ నియమితులయ్యారు. 2004 సంవత్సరానికి ముందు భానుకుమార్ కుటుంబ సభ్యులు శాశ్వత చైర్మన్‌లుగా కొనసాగుతూ వచ్చారు. 2004లో దేవాదాయ శాఖ దశాబ్దాలుగా వస్తున్న అనవాయితీకి స్వస్తి పలికింది. తర్వాత అధికార పార్టీకి చెందిన నాయకులు చైర్మన్‌లుగా కొనసాగుతూ వస్తున్నారు. ఇప్పటి వరకు గౌడ సామాజిక వర్గానికి చెందిన నాయకులే చైర్మన్‌లుగా కొనసాగారు. దశాబ్దాలుగా పొట్లి మహరాజ్ దేవాలయంలో సేవ చేసిన కుటుంబానికి అవకాశం కల్పించాలని స్థానిక నాయకులు ఎమ్మెల్యేను కోరారు. దీంతో స్నేహ సూపర్ మార్కెట్ నిర్వాహకులు భానుకుమార్‌ను ఆలయ కమిటీ చైర్మన్‌గా నియమిస్తూ నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి నూతన చైర్మన్‌ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, నాయకులు తదితరులున్నారు.

కార్పొరేషన్ రుణాలకు లబ్ధిదారుల ఎంపిక పూర్తి



నవాబుపేట: లబ్ధిదారుల ఎంపిక కోసం డ్రా తీస్తున్న అధికారులు

నవాబుపేట: మైనార్టీ కార్పొరేషన్ సంస్థ అందించే రుణాలను లాటరీ తీసి ఎంపిక చేశామని ఎంపీడీఓ సుమిత్రమ్మ తెలిపారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ భవాని సమక్షంలో ఈ ఎంపిక కొనసాగింది. రూ.2లక్షల యూనిట్‌కు ఒకటి, లక్ష యూనిట్లు ముగ్గురిని ఎంపిక చేశామన్నారు. మండలానికి మంజూరైన నాలుగు యూనిట్లకు గాను 123 దరఖాస్తులు వచ్చాయని వివరించారు. లాటరీలో పులుమామిడి గ్రామస్తులు ఇద్దరు, చిట్టిగిద్ద గ్రామస్తులు ఇద్దరు రుణాలకు ఎంపికయ్యారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు జయమ్మ, బ్యాంకు మేనేజర్లు, వివిధ గ్రామాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ రుణాలను వినియోగించుకోవాలి

యాలాల: మైనార్టీ కార్పొరేషన్ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని యాలాల ఎంపీపీ బాలేశ్వర్‌గుప్తా అన్నారు. శుక్రవారం మైనార్టీ కార్పొరేషన్‌లో దరఖాస్తు చేసుకున్న వారికి లబ్ధిదారుల ఎంపిక చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తోందన్నారు. మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారికి డ్రా ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పుష్పలీల, కోఆప్షన్ సభ్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అక్బర్ బాబా, సిబ్బంది రాధిక, బాల్‌రాజ్, జాని తదితరులు ఉన్నారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

ఎంపీపీ భవాని

నవాబుపేట: బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తోందని ఎంపీపీ కాలె భవాని అన్నారు. మండల కేంద్రంలో ఆదర్శ పాఠశాల, కేజీబీవీ, ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎంపీ రంజిత్‌రెడ్డి ఆర్థిక సహాయంతో పంపిణీ చేస్తున్న పరీక్షల ప్యాడ్‌లను ఆమె విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు జయమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు పద్మ, ఏఈ లక్ష్మయ్య, సర్పంచ్‌లు ఎండీ రఫీ, మాణిక్‌రెడ్డి, పర్మయ్య, నాయకులు నాగిరెడ్డి, రంగారెడ్డి, రవికాంత్, శాంతకుమార్, తదితరులున్నారు.

మెనూ పాటించండి

పూడూరు: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సర్పంచ్ జయమ్మదాస్ భోజన నిర్వహకులకు సూచించారు. శుక్రవారం ఆమె మండల పరిధిలోని అంగడిచిట్టంపల్లి పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు అందించే భోజనం రుచికరంగా తయారు చేయాలన్నారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మి, పాఠశాల హెచ్‌ఎం రాఘవేందర్‌రావు, పంచాయతీ కార్యదర్శి మల్లేశ్‌గౌడ్, ఎస్ఎంసీ చైర్మన్ రాములు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఒత్తిడిని జయించాలి: సీఐ

ధారూరు: విద్యార్థులు ఒత్తిడిని జయించి ఉత్తమ ఫలితాలు సాధించాలని ధారూరు సీఐ అప్పయ్య సూచించారు. శుక్రవారం ధారూరు, కేరెల్లి జెడ్పీహెచ్ఎస్‌లో 10వ తరగతి విద్యార్థులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సూచనలు, సలహాలు పాటిస్తూ ఏకాగ్రతతో చదవాలన్నారు. కాపీయింగ్‌కు పాల్పడవద్దన్నారు. సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సంతోశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మల్లికార్జున ఆలయంలో ప్రత్యేక పూజలు

కుల్కచర్ల: మండల పరిధిలోని ఇప్పాయిపల్లి గ్రామంలో భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు 41రోజులు పూర్తైన నేపథ్యంలో శుక్రవారం రుద్రాభిషేకం, గణపతిపూజ, గౌరీపూజ, నవగ్రహ పూజ నిర్వహించడంతో పాటుగా ప్రత్యేక హోమం చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు భిక్షపతి, ఎంపీటీసీ మాజీ సభ్యురాలు సంధ్యాఆనంద్, శేఖర్, శంకర్, మల్లయ్య, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సౌధకు ఆర్టిజన్ ఉద్యోగులు

దోమ/కుల్కచర్ల: తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ మండల విద్యుత్ ఉద్యోగులు శుక్రవారం విద్యుత్ సౌధ వద్ద జరిగే మహాధర్నాకు వెళ్లారు. ఈ సందర్భంగా మండల నేతలు వెంకట్, చుక్కయ్య మాట్లాడుతూ... 29న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం ఆమోదించే వరకు పోరాటం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, నర్సింలు, యూసుఫ్, రమేశ్, మల్లేశ్, మాధవరెడ్డి, సంతోశ్ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

కొడంగల్ రూరల్: విద్యార్థులు చదువుతోపాటు రాజ్యాంగం రూపొందించిన చట్టాలపై అవగాహన పెంచుకోవడం అవసరమని న్యాయవాదులు రవీందర్‌నాయక్, భాగ్యలత అన్నారు. శుక్రవారం పట్టణ శివారులోని కేజీబీవీ పాఠశాలలో న్యాయ విజ్ఞాన వేదిక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సమాచార హక్కు, విద్యా హక్కు, ఆస్తి వివాదాలు, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు తదితర అంశాలపై విద్యార్థులకు వివరించారు. పిల్లలను పనిలో పెట్టుకుంటే యజమానితోపాటు పిల్లల తల్లిదండ్రులకు సైతం చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులు క్రమశిక్షణతో, పట్టుదలతో చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

ప్రిన్సిపాల్ విజయాదేవి



పాఠశాల ఆవరణలో మొక్క నాటుతున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

యాలాల: మొక్కల సంరక్షణ అందరి బాధ్యత అని సింధు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయాదేవి అన్నారు. మండల పరిధిలోని అగ్గనూరులో సింధు డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు శుక్రవారం హరితహారం కార్యక్రమం చేపట్టారు. ఐదు రోజులుగా నిర్వహిస్తున్న క్యాంప్‌లో భాగంగా గ్రామంలో పారిశుద్ధ్య పనులు, రక్తదాన శిబిరం నిర్వహించారు. స్థానిక జెడ్పీహెచ్ఎస్‌తో పాటుగా అవసరమైన చోట మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ విశ్వనాథం, విద్యార్థులు ఉన్నారు.

గ్రామాల్లో సర్పంచ్‌లదే నిర్ణయాధికారం



కొడంగల్ : సన్మానం అందుకున్న సర్పంచ్‌లు, కార్యదర్శులు



బషీరాబాద్: సర్పంచ్‌లను సన్మానించిన ఎంపీపీ కరుణ



మోమిన్‌పేట: ఎన్కేపల్లి సర్పంచ్, కార్యదర్శిని సన్మానిస్తున్న ఎంపీపీ వసంత

ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్

కొడంగల్ : గ్రామాల్లో సర్పంచులదే నిర్ణయాధికారమని ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్ అన్నారు. పల్లెలు అభివృద్ధి చెందాలంటే సర్పంచ్‌లతోనే సాధ్యమన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండల పరిధిలోని 13 గ్రామాలకు చెందిన సర్పంచ్‌లను, పంచాయతీ కార్యదర్శులను ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. సర్పంచ్‌లు ప్రజలకు మంచి పాలన అందించి జనం మన్ననలు పొందాలన్నారు. మండలంలో 26 గ్రామ పంచాయతీలు ఉండగా అందులో 13 గ్రామ పంచాయతీ సర్పంచులకు, కార్యదర్శులకు మాత్రమే అవార్డులు వచ్చాయని అన్నారు. మిగిలిన 13 గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు మెరుగ్గా పనిచేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు. సంగాయిపల్లి, లక్ష్మీపల్లి, ఉడిమేశ్వరం, అంగడిరాయిచూర్, రుద్రారం, టేకోల్‌కోడ్, పెద్దనందిగామ, రావులపల్లి, అప్పాయిపల్లి, హస్నాబాద్, పర్సాపూర్, ఇందనూర్, కస్తూరుపల్లి గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు ధ్రువీకరణ పత్రాలు ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పాండు, ఎంపీఓ శ్రీనివాస్, మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

జాతీయ అవార్డుకు 27 గ్రామాలు

బషీరాబాద్: గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకమని ఎంపీపీ కరుణ అన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ గ్రామ పంచాయతీల అవార్డుల్లో 27 గ్రామాలు ఎంపికవ్వడం సర్పంచ్‌లు, కార్యదర్శుల పనితీరుకు నిదర్శనమన్నారు. దేశంలో రాష్ట్రపతి తర్వాత సర్పంచ్‌ను మాత్రమే ప్రథమ పౌరుడు అంటారని.. రాష్ట్రపతి తర్వాత సర్పంచ్‌కు మాత్రమే చెక్ పవర్ ఉంటుందన్నారు. ఈ సందర్భంగా అవార్డు పొందిన గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులను ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రమేశ్, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

15 ఉత్తమ పంచాయతీలు

మోమిన్‌పేట: మండల పరిధిలోని 15 గ్రామ పంచాయితీలకు జాతీయ ఉత్తమ పంచాయతీ అవార్డులు అందుకున్నాయని ఎంపీపీ వసంత వెంకట్ అన్నారు. శుక్రవారం ఆమె మండల పరిషత్ కార్యాలయంలో ఉత్తమ పంచాయతీలుగా ఎంపికైన గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శైలజారెడ్డి, ఎంపీఓ యాదగిరి, సీడీపీఓ కృష్ణవేణి, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

సకాలంలో వేతనాలు చెల్లించండి

కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కిరణ్‌కుమార్

పూడూరు: పంచాయతీ కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించడంతో పాటు వేతనాలు పెంచాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కిరణ్‌కుమార్ బూనేటి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం పూడూరు ఎంపీడీఓ సూపరింటెండెంట్ వరలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఆయన వెంట జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశ్ పటేల్, పార్టీ మండల అధ్యక్షుడు అనిల్, జిల్లా కార్యవర్గ సభ్యులు రవీందర్, ప్రభాకర్‌రెడ్డి, పరిగి అసెంబ్లీ కన్వీనర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓకు వినతి

కుల్కచర్ల: పంచాయతీ కార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఘణపురం వెంకటయ్య అన్నారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టి ఎంపీడీఓ నాగవేణికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మైపాల్, గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గోవింద్ నాయక్, ఎస్సీ మోర్చా కార్యదర్శి శ్రీను, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నర్సింహారెడ్డి, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.